## ధరణి తీసేస్తే రైతుబతుకు ఆగమే..



బచ్చన్నపేట, నవంబర్ 25 : రైతు బాగుండాలే. అందుకు రైతు భూమికి రక్షణ కావాలే అన్న సంకల్పంతో సీఎం కేసీఆర్ ధరణి పోర్టల్ పెట్టారు. ఇది రైతుకు ఎంతో మేలు చేస్తుంది. కాంగ్రెస్ వాళ్లు ధరణిని తీసేస్తామనడం పద్ధతి కాదు. రైతుకు మంచి చేసే పథకాన్ని బంగాళాఖాతంలో కలుపుతామని అనడం సిగ్గుచేటు. ఏండ్లు పాలించిన కాంగ్రెస్ ఏనాడైనా రైతు బాగు కోరిందా. గ్రామాల్లో భూములతో ఎన్నో గొడవలు జరిగాయి. ఇప్పుడా పరిస్థితి లేదు. ఇప్పుడు నిమిషాల్లో భూముల క్రయవిక్రయాలకు రిజిస్ట్రేషన్‌లు జరిగిపోతున్నాయి. వెంటనే భూమికి సంబంధించిన హక్కు పత్రాలు చేతికి ఇస్తున్నరు.పదిహేను రోజుల్లో పాసుపుస్తకం ఇంటికే వస్తుంది. ఇంత కన్నా సౌలత్ ఏం కావాలే రైతుకు.

***- కలకుంట్ల కిష్టయ్య, యువరైతు, కొన్నె, బచ్చన్నపేట మండలం***

## కాంగ్రెస్‌ది కరంట్ కోతల పాలన



జనగామ రూరల్, నవంబర్ 25 : సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో 24గంటల ఉచిత కరంట్‌తో పసిడి పంటలు పండిస్తున్నాం. కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి వ్యవసాయంపై కనీస అవగాహన లేదు. చిన్న, సన్నకారు రైతులు 10హెచ్‌పీ మోటర్లు వాడాలనేది కరెక్ట్ కాదు. రాజకీయాల కోసం రైతులను మోసం చేయాలని చూడొద్దు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కరెంట్ పుల్‌గా ఉంటుండటంతో రైతులు తమకు వీలున్న సమయంలో బోర్లు పెట్టుకుంటున్నారు. 3గంటల కరెంట్‌తో 10గుంటల భూమికూడా పారదు. 10హెచ్‌పీ మోటర్లుతో బోర్లు వట్టిపోయో ప్రమాదం ఉంది. రైతులు కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మి మోసపోవద్దు. ఇందిరమ్మ రాజ్యం పేరుతో రైతులను మరోసారి నట్టేట ముంచేందుకు వస్తున్నారు. రైతులు జర జాగ్రత్త.

***- కవిడే నగేశ్, రైతు సిద్దెంకి గ్రామం, జనగామ మండలం***





జనగామ పట్టణంలో ఎమ్మెల్యే రాజయ్య, జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డితో కలిసి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

# కారు..ప్రచార హోరు..

- **అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ అభ్యర్థులకు అస్త్రాలు**
- **జనగామ పట్టణంలో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా, సతీమణి నీలిమ, జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి ప్రచారం**
- **వార్డుల్లో ఇంటింటికీ గులాబీ దండు**

జనగామ, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ) : గెలుపే లక్ష్యంగా పక్కా వ్యూహంతో గులాబీపార్టీ అభ్యర్థులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. తొమ్మిదేండ్ల అభివృద్ధి, సంక్షేమ పథకాలు, రానున్న ఐదేండ్లలో అమలు చేసేలా బీఆర్ఎస్ ప్రకటించిన మ్యానిఫెస్టో అంశాలపై గులాబీ దండు ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంచి వివరిస్తున్నారు. అభ్యర్థులు ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి కారు.. సారు..కేసీఆర్ నినాదంతో ముందుకుపోతున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థుల కుటుంబ సభ్యులు కూడా ఎన్నికల ప్రచారం సహా వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటూ తమదైన శైలిలో ప్రచారంలో దూసుకెళుతున్నారు. జనగామ పట్టణంలో గులాబీదండు వార్డుల్లో ఇంటింటి ప్రచారాన్ని ఉధృతం చేశారు. కారు ప్రచార జోరును కొనసాగిస్తుంటే ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు ఢీలా పడుతున్నారు. 4వ వార్డులో కౌన్సిలర్ మంత్రి శ్రీశైలం ఆధ్వర్యంలో జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డితో కలిసి శనివారం గడపగడపకూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు మధుసూదన్, మాజీ కౌన్సిలర్ జనార్ధన్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, శంకర్, కృష్ణప్రసాద్, ప్రసాద్, శేఖర్, వంశీరాజు, శేషారెడ్డి పాల్గొన్నారు. 20వ వార్డులో కౌన్సిలర్ జూకంటి లక్ష్మీశ్రీశైలం, వార్డు అధ్యక్షులు దామెర రాజు, ప్రధాన కార్యదర్శి జాయ శ్రీశైలం, పట్టణ ప్రధాన కార్యదర్శి జిట్ట శ్రీశైలం, మాజీ కౌన్సిలర్ నాగులపల్లి శ్రీశైలం, మాజీ ఏఎంసీ డైరెక్టర్ చిన్నం నర్సింహులు, నోముల శ్రావణ్ పాల్గొన్నారు. 3వార్డులో కౌన్సిలర్ డాక్టర్ సుధాసుగుణాకర్‌రాజు ఆధ్వర్యంలో శనివారం బీఆర్ఎస్ పార్టీ జోరుగా ప్రచారం చేశారు. 1వ వార్డులో బీఆర్ఎస్ నాయకులు సేవెల్లి సంపత్ ఆధ్వర్యంలో వార్డు నాయకులు తాళ్లపల్లి సురేశ్‌బాబు, మోతె ఐలయ్య, రాకేశ్‌రెడ్డి, సేవెల్లి మధు, కన్నారపు ఉపేందర్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. పలువార్డుల్లో అభ్యర్థి పల్లా ఎమ్మెల్యే రాజయ్య, శ్రేణులతో కలిసి ప్రచారం చేశారు. తల్లి దివ్యాంగుల సేవాసమితి జిల్లా అధ్యక్షులు వాతాల యాదగిరి ఆధ్వర్యం లో శనివారం జనగామ పట్టణంలోని చౌరస్తా నుంచి 20వ వార్డు వరకు దివ్యాంగులు ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో గజ్జి శంకర్, మురళి తదితరులు పాల్గొన్నారు.



జనగామ పట్టణంలో దివ్యాంగులతో కలిసి ప్రచార చేస్తున్న నాయకుడు గజ్జి శంకర్



పట్టణంలో ప్రచారం చేస్తున్న అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సతీమణి నీలిమ



1వ వార్డులో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు సేవెల్లి సంపత్



నాలుగో వార్డులో ప్రచారం చేస్తున్న జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి

## 'పల్లా' గెలుపే లక్ష్యంగా ఇంటింటా ప్రచారం

జనగామ చౌరస్తా, నవంబర్ 25 : బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని 30 వార్డుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునాలింగయ్య, వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్, కౌన్సిలర్లు తాళ్ల సురేశ్‌రెడ్డి, మల్లవరం అరవింద్‌రెడ్డి, గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, బండ పద్మాయాదగిరిరెడ్డి, పగిడిపాటి సుధాసుగుణాకర్‌రాజు తదితర కౌన్సిలర్ల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో, డమ్మీ ఈవీఎంతో పార్టీ శ్రేణులు విస్తృత ప్రచారం చేస్తున్నారు. కారు గుర్తుకు ఓటు వేసి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. 30వ వార్డు వెంకన్న కుంట ఏరియాలో స్థానిక వార్డు కౌన్సిలర్ బొట్ల శ్రీనివాస్‌తోపాటు సీనియర్ నాయకుడు తిప్పారపు విజయ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఇంటింటా ఎన్నికల ప్రచారం విస్తృతంగా నిర్వహించారు.

**పల్లాను భారీ మెజార్టీతో గెలిపించాలి : పాగాల సంపత్‌రెడ్డి**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి అన్నారు. శనివారం జనగామ పట్టణ కేంద్రంలోని నాలుగో వార్డులో స్థానిక వార్డు కౌన్సిలర్ మంత్రి సుమలత శ్రీశైలంతో కలిసి జిల్లా అధ్యక్షుడు పాగాల ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉన్నత విద్యావంతుడైన పల్లాను ఆశీర్వదించి ఎమ్మెల్యే చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ వార్డు అధ్యక్షుడు మధుసూదన్, మాజీ కౌన్సిలర్ జనార్ధన్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, శంకర్, యూత్ అధ్యక్షుడు కృష్ణ ప్రసాద్, పాల్గొన్నారు.

## 'నాలుగో నంబర్‌పై కారుగుర్తుకే ఓటెయ్యాలి'

బచ్చన్నపేట, నవంబర్ 25 : జనగామ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలువాలంటే ఈవీఎంలో నాలుగో నంబర్ కారుగుర్తుకే ఓటెయ్యాలని బీఆర్ఎస్ నాయకులు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఈవీఎం చూపిస్తూ పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు బాలరాజు ఆధ్వర్యంలో రామచంద్రాపూర్‌లో ప్రచారం నిర్వహించారు. ఊరంతా కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. కారుగుర్తుకు ఓటేసి పల్లాను భారీ మెజార్టీతో గెలిపిస్తామని నినాదాలు చేశారు. బచ్చన్నపేటలో సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి ఇంటింటా ప్రచారం చేపట్టి కారుగుర్తుకే ఓటెయ్యాలని విజ్ఞప్తి చేశారు.


# అభివృద్ధికి పట్టం కట్టండి

- **పల్లా గెలుపుతో పల్లెల అభివృద్ధి**
- **పెంబర్తి, ఎల్లంల, పెద్దరాంచర్లలో పల్లా తనయుడు అపురూప్‌రెడ్డి ప్రచారం**

జనగామ రూరల్, నవంబర్ 25 : నాలుగు రోజుల్లో జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటేసి అభివృద్ధికి పట్టం కట్టాలని జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి తనయుడు పల్లా అపురూప్‌రెడ్డి అన్నారు. శనివారం జనగామ మండలంలోని పెంబర్తి, ఎల్లంల, పెద్దరాంచర్ల గ్రామాల్లో పల్లా గెలుపుకోసం ప్రచారం నిర్వహించారు. ఆయనకు ప్రజలు ఘనస్వాగత పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని తెలిపారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి అహర్నిశలు కష్టపడే తత్వం ఉన్న వ్యక్తి అని తెలిపారు. ప్రజలు కారుగుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపిస్తే జనగామ రూపురేఖలు మారుస్తారన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నిమ్మతి దీపిక, మార్కెట్ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం, పీఏసీఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ బాల్దె విజయ, మండల ఎంపీటీసీ ఫోరం అధ్యక్షురాలు బండ లక్ష్మి, సర్పంచులు అంబాల ఆంజనేయులుగౌడ్, యేళ్ల సుజాత, ఎర్ర సుజాత, ఎంపీటీసీ మూల రవిగౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు చినబోయిన నర్సయ్య, కల్లెపు రాజు, బక్క శ్రీను, మాజీ ఎంపీటీసీలు బండ వెంకటేశం, మోత్కూరి కావ్య, మాజీ సర్పంచ్ వల్లాల మల్లేశం, పీఏసీఎస్ డైరెక్టర్ యేళ్ల శ్రీమతి, నాయకులు జనగాం వీరేందర్‌రెడ్డి, యేళ్ల సంతోష్‌రెడ్డి, రాంరెడ్డి, బంద్రు సత్తయ్య, నరేందర్, వినోద్, మహిపాల్, బాలు, శ్రవన్, కుమార్, రవి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

**ఆగంకావద్దు...ఆలోచించి ఓటేయండి**

తరిగొప్పుల, నవంబర్ 25 : ఓటర్లు ఆగం కాకుండా ఆలోచించి కారు గుర్తుకు ఓటు వేయాలని ఎంపీపీ జొన్నగోని హరిత, జడ్పీటీసీ ముద్దసాని పద్మజ అన్నారు. శనివారం మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటికీ బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి పల్లా రాజేశ్వర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ దామెర ప్రభుదాస్, ఎంపీటీసీ చెన్నూరి ప్రమీల, అర్జుల మధుసూదన్‌రెడ్డి, భూక్యా జూంలాల్‌నాయక్, తుపాకుల మంగ, సర్పంచ్‌లు బీరెడ్డి జార్జీ రెడ్డి,ముక్కెర బుచ్చిరాజ్ యాదవ్,బెల్లం రాజు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్ రెడ్డి, అధికార ప్రతినిధి చిలివేరు లింగం పాల్గొన్నారు.



జనగామ రూరల్ : పెద్దరాంచర్లలో మహిళలను ఓట్లు అభ్యర్థిస్తున్న అపురూప్ రెడ్డి